నో రెస్పాన్స్..!

-చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల వివరాలడిగిన హైడ్రా

-స్పందించని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

-సమాచారం ఇవ్వాలని అడిగితే దాటవేత ధోరణి

-ఆయా విభాగాలతీరుపై కమిషనర్ సీరియస్

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ లోని చెరువులు, కుంటలు, నాలాలకు కబ్జాల నుంచి విముక్తి కల్పించేందు కు ఏర్పడిన హైడ్రాకు ఇతర విభాగా లైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లు సహకరించటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువుల పరిరక్ష ణ కోసం చెరువుల ఎన్టీఎల్, బఫర్ జోన్లకు సం బంధించి హద్దుల వివరాలు సమర్పించాలని హై డ్రా ఆ రెండు విభాగాలను అధికారికంగా కోరినా, సమాచారం ఇచ్చేందుకు ఆ విభాగాలు ససే మిరా అంటున్నట్లు సమాచారం. దీంతో ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న హై డ్రా కమిషనర్ తాము అడిగిన చెరువులకు సంబంధించిన సమాచారం కోసం కొన్ని రోజుల వరకు వేచి ఉండి, ఆతర్వాత నేరుగా ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తుంది. అ యితే హైడ్రా కమిషనర్ ఉన్న రంగనాథ్ కు లేక్ ప్రొటెక్షన్ చైర్మెన్ గా హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులపై లేక్ ప్రొటెక్షన్ కమిటీ నిర్ణ యాలు

తీసుకునే అధికారం ఉంది. అయినప్పటికీ ఈ విషయాన్ని ఇతర విభాగాలైన ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు గుర్తించకపోవటం వల్లే ఆశాఖల కు చెందిన అధికారులతో తరుచూ సమన్వయలోపం తలెత్తుతున్నట్లు తెలిసింది. గత సంవత్సరం జూలై 29న ఏర్పాటైన హైడ్రా ప్రస్తుతం ఔటర్ లోపల మాత్రమే

చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఓఆ ర్ఆర్ లోపల ఉన్న చెరువుల వివరాలు ఇవ్వాలని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికా రులను హైడ్రా కోరినా ఆ శాఖలు పెద్దగా స్పం దించడం లేదని సమాచారం. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 549 చెరువులు ఎంత విస్తీర్ణం మేర ఉన్నాయి? ప్రస్తుతం వాటి పరిస్థితి ఎలా ఉంది? ఆయా చెరువులకు లింక్గా ఉన్న కాలువలు పరి స్థితి ఏంటీ..గతంతో ఎలా ఉండేవి ఉప్పుడు ఎలా ఉన్నాయి లాంటి వివరాల రిపోర్ట్ ఇవ్వాలని ఆయా జిల్లాల ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను అడిగి నెలలు గడిచినా సరిగ్గా స్పందించడం లేదని తెలుస్తుంది.

సమాచారం ఇస్తే ఆవివరాలు తెలుసుకోవచ్చు..

హైడ్రా కోరిన సమాచారాన్ని ఆయా జిల్లాల రెవె న్యూ, ఇరిగేషన్ అధికారులు ఇస్తే. ఆ సమాచారం తో పాటు శాటిలైట్ ఫొటోలు, నేషనల్ రిమోట్ సెన్సింగ్. జీఐఎస్ మ్యాప్ ల సహాయంతో చెరు వులు ఎంత వరకు కబ్జాకు గురయ్యాయన్న విష యాన్ని తెలుసుకొనేందుకు అవకాశం ఉంది. చెరు వుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించేందుకు హైడ్రా చేస్తున్న కసరత్తులో భాగంగానే ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంట ర్, సర్వే ఆఫ్ ఆఫ్ ఇండియా అధికారులతో పలు మార్లు కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కు లు, ప్రజావసరాల కు నిర్దేశించిన స్థలాలు ఆక్రమ ణ లకు గురి కాకుండా నిఘా పెట్టే అంశంపై చర్చించారు. 45 ఏళ్ల దాటా ఆధారంగా చెరువుల ఎఫ్ ఎల్, మాగ్జిమమ్ వాటర్ స్ప్రెడ్ ఏరియా గు ర్తించాలని, ఇందుకు ఎస్ఆర్ఎస్ఏ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, ఇరి గేషన్ విభాగాల డేటాతో సరిపో ల్చాలని నిర్ణయించారు.

హైదరాబాద్ వార్త

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతావార్త: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరమే ప రిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్ర జావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, పరిష్కారం కై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజా వాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయరా దని, ఎప్పటికప్పుడు పరిష్కరించడం పై దృష్టి సారించాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు లపై త్వరితగతిన స్పందించి, సకాలంలో న్యా యం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో 79 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 49, ట్యాక్స్ సెక్షన్ 12, ఇంజనీరింగ్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల కు మూడు చొప్పున, యు.సి.డి, హెల్త్, ఫైనాన్స్ విభాగాలకు రెండు చొప్పున, జోనల్ ఆఫీస్ (కూక ట్ పల్లి), శానిటేషన్, ఎలక్ట్రికల్, లేక్స్ విభాగాల కు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా ఫోన్ ఇన్

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి తదితరులు

ద్వారా రెండు ఫిర్యాదులు అందాయి. అలాగే జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు అందగా, అందులో కూకట్ పల్లి జోన్ లో 56, సికింద్రాబాద్ జోన్ లో 13, శేరి లింగంపల్లి జోన్ లో 18, చార్మినార్, ఎల్బీనగర్ జోన్ లలో 10 చొప్పున, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందింది. ఈ కార్యక్రమంలో అడి షనల్ కమిషనర్లు వేణుగోపాల్, గీతా రాధిక, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సీపీ పి శ్రీనివాస్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మ జ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, అడిషనల్ సి.సి.పి గంగాధర్, జోనల్ సిపిలు, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, డిప్యూటీ సీఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈఈ లు పీవీ రమణ, రాజేశ్వర్ రావు తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద చెత్త కుప్పలు

-రాత్రి వేళ రహదారులలో చెత్తను వేస్తున్న వైనం

ఘాన్సీ బజార్లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు వద్ద చెత్త కుప్పలు

చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద చెత్త కుప్పలు పేరుకు పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. చెత్త కుప్పలు నిల్వ ఉండ టంతో విపరీతమైన దుర్వాసన వ్యాపించటంతో ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. పారిశుద్ధ్య పనులు ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలో సక్రమంగా జరగక పోవటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని బడ్కాజాడ్, మామాజుమ్లా పాతరక్ ప్రాంతాలలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద చెత్త కుప్పలు పేరుకుపోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యా డని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. బడ్కాజాడ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె సౌకర్యం లేదు. రహదారిని ఆనుకుని ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో నడిచి వెళ్లె సమయంలో పాద చారులు, మహిళలు, వృద్ధులు భయపడుతున్నారు. కాగా ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలో రాత్రి వేళల్లో వందలాది మంది కార్మికులు బంగారం ఆభరణాలు తయారు చేస్తుంటారు. చెత్తతో పాటు వ్యర్ధ పధార్దాలను కార్మికులు ఇంటిలో నుంచి తీసుకు వచ్చి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోపల పడవే స్తున్నారు. కొంత మంది కార్మికులు భవనం మీద నుంచి రాత్రి వేళల్లో కిందికి చెత్తను పారవేస్తున్నారు. దీంతో రహదారులలో చెత్త చెదారం కనిపిస్తున్నది, కాగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వద్ద చెత్తను వేయటంతో ఎప్పుడు విద్యుత్ షార్టు స ర్క్యూట్ అవుతుందోనని ఘాన్సీ బజార్ వాసులు ఆందోళన చెందుతున్నారు. చెత్త కుప్పలు నిల్వ ఉండటంతో విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తున్నది, అదే విధంగా మామాజుమ్లా పాతక్, మూసాబౌలి, రికాబ్గంజ్తో పాటు పలు ప్రాంతాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అర్ధ రాత్రి దాటిన తర్వాత చెత్త కుప్పలు వేస్తు న్నారు. కాగా జిహెచ్ఎంసికి చెందిన పారిశుద్ధ్య పనుల కార్మికులు చెత్తను ప్రతీ రోజు పరిశుభ్రం చేయటం లేదని ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఘాన్సీ బజార్లో పారిశు ద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ పథకాలు మహిళలకు అందడంలేదు

- ఎమ్మెల్సీ కవిత

మల్లాపూర్లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత తధితరులు

నాచారం, మార్చి 10 ప్రభాతవార్త : మహిళలకు అందిస్తామన్న సంక్షే మ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అందలేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మల్లాపూర్ డివిజన్లో బిఆర్ఎస్ నాయకులు హ మాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి మహిళలకు చీరలు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రతి మహిళ తన గురించి తాను తెలుసుకొని సమాజం కొరకు కూడా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిఆర్ ఎస్ పరిపాలనలో ప్రతీ పండగను ఘనంగా నిర్వహించుకునే వారిమని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా మహిళలకు అందిస్తామన్న రూ. 2500 పెన్షన్, మహిళలకు అందిస్తా మన్న స్కూటిలు, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఇలా అనేక రకాల సంక్షేమాల పేరుతో మహిళలను మోసం చేసిందన్నారు. మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కలిసి పని చేద్దామని పిలుపుని చ్చారు. అంతకు ముందు స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కవిత పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాగి డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించడమే లక్ష్యం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎం సీ ప్రధాన కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను డిప్యూటీ మేయర్తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా క్యాంటీన్ ఏర్పాటు చేసు కున్న స్నేహిత సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావ లంబన సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మహిళలను వ్యాపారవేత్తలు గా రాణించేలా ప్రో త్సహిస్తుందన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆసక్తి గల స్వయం సహాయక సంఘా ల మహిళలచే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందే లా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధికి ఊతం ఇచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఈ క్యాంటీ న్ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు లభిం చడమే కాకుండా నగర ప్రజలకు రుచికరమైన, నా ణ్యమైన అల్పాహారం, భోజనం అందుబాటులోకి వస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి తదితరులు

క్యాంటీన్ వేగవంతంగా అభివృద్ధి చెందాలని ఆ మె కోరారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభ న్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు అందిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చు కొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా రు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలందరూ వినియోగిం చుకొని తమ నైపుణ్యత, ఆసక్తి మేరకు రాణించా లన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, కార్యాలయ ఉద్యోగులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అం దించాలని సూచించారు.

జూబ్లీహిల్స్ సర్కిల్ కు చెందిన స్నేహిత స్వయం సహాయక సంఘానికి చెందిన ఐదు మంది మహి ళలు రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఇట్టి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యు.సి.డి అడిషనల్ కమిష నర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ వేణు గోపాల్ రెడ్డి, డి.సి ప్రశాంతి, అమీర్పేట్ ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్, డి.పి.ఓ ఆశ, స్నేహిత స్వయం సహాయక సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

ప్రియుడు పెళ్ళికి నిరాకరించడంతో యువతి ఆత్మహత్య..

పేట్ బషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త

ప్రేమించిన వ్యక్తి పెళ్ళికి నిరాకరించడంతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం కండెల ప్రియాంక (27) ఉద్యోగం నిమిత్తం 3 సంవత్సరాల క్రితం హైదరాబాద్, సుచిత్ర వెన్నెలగడ్డలోని శ్రీ ధనలక్ష్మీ హాస్టల్లో ఉంటూ ప్రవైట్ ఉద్యోగం చేస్తుంది. కాగా బంకురు రవికుమార్ అనే అబ్బాయిని ప్రేమించింది. పెళ్ళి చేసుకుంటానని చెప్పి పెళ్ళి చేసుకోకపోవడంతో మనస్తాపా నికి గురై తాను ఉంటున్న హాస్టల్లో సోమవారం ఉదయం 9గంటలకు సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకుని చనిపోయింది. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈజీ మనీ కోసం దొంగతనం బాట

-పుస్తెలతాడు చోరీ చేసిన నిందితుడి అరెస్ట్..

కొంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

సులువుగా సంపాదన కోసం ఓ యువకుడు గృహిణి మెడలోని బంగారు తాడును చోరీ చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిని బాచుపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ప్రగతి నగర్ రాజీవ్ గృహకల్పలో నివసించే మొదల ప్రవీణ్ సాగర్ స్విగ్గి, జొమాటోలో డెలివరీ బాయ్గా విధులు నిర్వహి స్తున్నాడు. ఇతను మార్చ్ 8వ తేదీ రాత్రి 10గంటలకు 77వ బ్లాక్ ఆరవ ఫ్లాట్ లో నివసించే కెల్ల బాలమ్మ అను మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా మెడలో నుంచి పుస్తెలతాడును లాక్కొని పారిపోయినట్లు బాధితురాలు బాలమ్మ బాచుప ల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటినుండి నిందితుడు తప్పించుకుని తిరుగుతున్నాడు. బాచుపల్లి క్రైమ్ పోలీసులు నాలుగు బృందలుగా ఏర్పడి సోమ వారం సిసి ఫుటేజీల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకు న్నారు. నిందితుడు నుంచి చోరీ చేసిన 2.1/2 తులాల పుస్తెలతాడును పోలీసు లు స్వాధీనం చేసుకుని నిందితుడిని సోమవారం కోర్టు ముందు హాజరు పరిచారు. దొంగతనం జరిగిన కొన్ని గంటలకే నిందితుడిని ట్రేస్ అవుట్ చేసిన సిబ్బందిని ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎస్ హెచ్ ఓ ఉపేందర్ రావు, డి ఐ యాదయ్యలు పాల్గొన్నారు.

చేనేత మగ్గాన్ని అవమాన పరిచిన సిఎం క్షమాపణ చెప్పాలి

-అశోక్ నగర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన

అశోక్ నగర్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త: చేనేత మగ్గాన్ని అవమాన పరిచిన సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు డిమాండ్ చేశారు. మార్చి 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పద్మశాలి మహాసభలో యావత్ పద్మశాలీల చేనేత కళాకారుల చేనేత కార్మికుల పవిత్రమైన చేనేత మగ్గంపై సిఎం కాళ్లకు నల్ల బూట్లు వేసుకొని చేనేత మగ్గం నేసిన తీరును విధానాన్ని నిరసిస్తూ అశోక్ నగర్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి తీవ్రంగా ఖండించిన చిక్కా దేవదాసు యావత్ పద్మశాలీలు చేనేత కార్మికులు వివిధ రాష్ట్రాల్లో జిల్లాల్లో ముక్త కంఠముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆత్మగౌరవ పోరాటం చేయాలని అన్ని రాష్ట్రాల్లో జిల్లాల్లో మార్కండేయ స్వామితో సమానమైన తల్లితో సమానమైన అపవిత్రమైన చేనేత మగ్గాన్ని మగ్గానికి పద్మశాలీలు చేనేత కార్మికులు పాలా భిషేకాలు చేయాలని చిక్కా దేవదాసు పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల ఆత్మ గోషిస్తుంది తక్షణమే రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్, మార్గం అమర్, వంశీ చింతకింది, బల్లా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ రైడ్..

-ఖరీదైన బైకులపై కుర్రకారు హల్చల్

-రోడ్లపై వేగంగా దూసుకెళ్తూ హడలెత్తిస్తున్న రైడర్లు

-ప్రాణాంతక విన్యాసాలతో స్టంట్లు

-మితిమీరినవేగంతో ప్రమాదాలు

హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త : కావాల్సినంత డబ్బు ..ఖరీదైన కార్లు ,బైక్లు.. జీవితాంతం తిన్నా తరగని ఆస్తిపాస్తులు. కాని వారి అలవాట్లు మితివీరిన వేగం ప్రాణాలమీదుకు వస్తున్నాయి. తను కోరిందే తడవుగా కోట్లు ఖర్చుపెట్టి మరీ ఖరైన బైక్లు, కార్లు ఇంటి ముం దు పెడుతున్నారు. కుమారులకు హితవాక్యాలు చేప్పే సమయం తీరిక వివిఐపిలకు లేదు. వారు అడిగింది తెచ్చి ఇచ్చి తమ డ్యూటీ అయిపోయిం దనే భావిస్తున్నారు. కొందరు రాజకీయాలు, వ్యా పారాలు, సినిమాలు ఇలా బిజి జీవితాలు గడుపు తున్న వివిఐపిలకు తమ కుటుంబ సభ్యులు యాక్సి డెంట్లు, హఠాత్మరణాలు కోలుకోలేని షాక్కు గురిచేస్తున్నాయి. కొందరు మద్యం తాగి ప్రమా దానికి గురైతే ..మరికొందరు మితిమీరిన వేగంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కనిపిస్తున్నా యి. నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై కొందరు ఆకత యిలు చేసే ప్రమాదకర స్టంట్లతో మిగతా వాహ నచోదకులు హడలెత్తిపోతున్నారు. బైక్ రేస్లతో పక్క నుంచే అతివేగతంగా దూసుకెళ్తూ భయాం దోళనకు గురిచేస్తున్నారు. మరికొందరైతే పోలీసు లు గుర్తించకుండా నెంబర్ ప్లేట్ లేని బైక్లపై వెళ్తుండడం నిత్యకృత్యమైంది. తమ పిల్లలను అదుపులో పెట్టకుండా తల్లిదండ్రులు గారాబం చేయడంతో ఇంకా రెచ్చిపోతున్నారు. కొందరు ఆకతాయిలు బైక్లపై విన్యాసాలు, సర్కస్ ఫీట్లు చేస్తూ పక్కన వెళ్లేవారిని పరేషాన్ చేస్తున్నారు.

ఒక్కోబైక్పై ముగ్గురు ..

ఇద్దరు వెళ్లాల్సిన బైక్లపై ముగ్గురు, నలుగురు కూర్చొని ప్రయాణిస్తుండడం ఇటీవల పరిపాటిగా మారింది. ప్రమాదమని తెలిసినా పట్టించుకోవడం లేదు. ఔటర్ రింగ్రోడ్, నెక్లెస్ రోడ్డు, బంజారాహి ల్స్, గచ్చిబౌలి తదితర విశాలమైన ప్రదేశాల్లో నైట్ రైడింగ్, నైట్ రేసింగ్, స్టంట్ రైడింగ్, వీలింగ్, స్పీపీ, బర్న్ ఔట్, హై చేర్, 12 ఓ క్లాక్, రోలింగ్ స్టాఫీ వంటి విన్యాసాలు చేస్తున్నారు. వీరిని అదుపు చేయాల్సిన పోలీసులు చూసీ చూ డనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. హైస్పీడ్ స్పోర్ట్స్ బైక్లు కొనిచ్చిన తల్లిదండ్రులకు తమ పిల్లల బైక్ విన్యాసాలపై దృష్టి సారించడం లేదు. దీంతో ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. బైక్ రైడర్లలో లైసెన్సు లేని వారి సంఖ్య 50 శాతాని కిపైగా ఉంటుందని తెలిసి కూడా పోలీసులు, ఆర్టీ ఎ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. గ్రేటర్లో ఉదయం ఐదు గంటలకు మొదలు కొని రాత్రి 11 గంటల వరకు రోడ్లన్నీ రద్దీగా ఉంటాయి. పలు ప్రాంతాల నుంచి పెద్ద

సంఖ్యలో ప్రజలు ఇతర ప్రాంతాల నుండి, నగర శివారు ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి వెళ్తుం టారు. ఆర్టీసి బస్సులు, కార్లు, ఆటోలు, ప్రైవేటు వాహనాలతో బిజిబిజీగా ఉండే రోడ్లపై యువత చేసే బైక్ విన్యాసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ట్రాఫిక్ సిగ్నళ్లను సైతం లెక్కచేయకుండా ర య్..రయ్ మంటూ దుసుకెళ్తున్నారు. బైక్లపై అతివేగంగా ప్రయాణించేవారిని పట్టుకునేందుకు గతంలో ప్రత్యేక బృందాలు, స్పీడో మీటర్లు ఉండే వి.కానీ అవి ప్రస్తుతం అవి కనిపించకుండా పో యాయి. ఛేజింగ్ చేస్తున్న సమయంలో రైడర్లు ప్ర మాదానికి గురైతే తామే బాధ్యులమవుతామని పో లీసులు కూడా ఒక్కోసారి వదిలేస్తున్నారు. ఈనేప థ్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్డ్రైవ్కు పరిమి తం కాకుండా యువత స్పీదుకు కళ్లెం వేయాల్సి ఉంది.

రఘునాథశర్మ కు రాయప్రోలు -వంశీ జాతీయ జీవన సాఫల్య పురస్కారం ప్రధానం

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త: వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య రానాప్రోలు సుబ్బారావు 136 వ జయంతి సందర్భంగా మహాపాద్యాయ, ఆంధ్ర భాష భూషణ్ ప్రాచార్య శలాక రఘునాథ శర్మ కు రాయప్రోలు-వంశీ జాతీయ జీవన సాఫల్య పురస్కారం2025 ప్రధానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ వివరించారు. వంశీ సంస్థల అధినేత, కళా బ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో 13 న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేదిక్ రీసర్చ్ అండ్ పబ్లికేషన్స్ జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ డైరెక్టర్, మహామహో పాద్యాయ డాక్టర్ ఎస్ వి.రంగరామానుజ చార్యులు హాజరై పురస్కారాన్ని ప్రధానం చేస్తారని, సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారని, కార్యక్రమంలో గాయకుడు గంటి రామకృష్ణ తదితరులు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా గాయకుడు వై ఎస్ రామకృష్ణ నిర్వహణలో భక్తిగీతాలాపన ఉంటుందని అన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్న చిన్నారులు

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. యూరో నర్చర్ స్కూల్ (పద్మారావునగర్) ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ థామస్, ప్రిన్సిపాల్ ఎస్తెర్ విద్యావతి, అధ్యాపకులు మణి, సరిత, లక్ష్మీ, ఇమ్రానా, సంధ్య, గ్లోరీ, టీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన వివిధ నృత్యాంశాలు అందరిన అలరించాయి.

పేదలకు తక్షణమే పిసిలు అందజేయాలి : కొంతం దీపిక

రైల్ నిలయం అంబేద్కర్ నగర్ నిరుపేదలకు పిసీలు అందజేయాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: మోండా డివిజన్ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఏండ్ల తరబడి నివాసం ఉంటున్న అర్హులైన నిరుపేదలకు పొజిషన్ సర్టిఫికెట్‌లు (పిసీ)లు అందజేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సోమవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా బస్తీలో చిన్న చిన్న గుడారాలు వేసుకొని సావాసం చేస్తున్న పేదల ఇండ్లపై ఎంక్వైరీ జరిపి సకాలంలో పిసీలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు చిన్న వీరయ్య, రౌతు రాజయ్య, ఎస్.బాలనర్సింహ్మ, బి. నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

బొట్టుశ్రీనన్న సేవలు మరువలేనివి
-టిఎన్‌జిఓ కేంద్ర సంఘం

నివాళులర్పిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

గన్‌ఫౌండ్రి,మార్చి 10ప్రభాతవార్త: టిఎన్‌జిఓ కేంద్ర సంఘం రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాసరావు మరణం తీరని లోటని టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ రాష్ట్రఅధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు లక్ష్మన్,ముత్యాల సత్య నారాయణగౌడ్,టిఎన్‌జిఓ గజిటెడ్‌ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్‌లు అన్నారు.బొట్టుశ్రీనన్న పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచినివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమ అకాంక్షలతో కొనసాగిందన్నారు.వారు లేని ఉద్యమాన్ని ఉహించుకోలేమన్నారు.ఉద్యోగుల హక్కుల సాధన ఉద్యమాలతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు.ఆకాల మరణం తీరన లోటన్నారు.వారి కటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.తెలంగాణ ఆశయసాధన కోసం కృషి చేసిన శ్రీనన్నను ఉద్యోగులలోకాకుండా తెలంగాణ ప్రజలల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఈకార్యక్రమంలో వివిధ జిల్లాలనుంచి అధ్యక్షులు, కార్యదర్శులు,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంప్లాయిస్ యూనియన్ నేత శంకర్ మృతి

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:
భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్‌ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కే శంకర్ గుండెపోటుతో గత రాత్రి మరణించారు. గత కొన్ని దశాబ్దాలుగా యూనియన్ అధ్యక్షుడిగా శంకర్ వ్యవహరించి కార్మిక సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేశారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గుండెపోటుతో మరణించిన కె.శంకర్ కార్మిక నేతగా విశేషంగా సేవలందించారని భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్‌ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ సంఘటన కార్యదర్శి, భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ శంకర్ పేర్కొన్నారు.

బైక్ స్కిడ్ అయి వ్యక్తి మృతి..

పేట్ బషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :
బైక్ స్కిడ్ అయ్యి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏడబ్ల్యూఎల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ, అక్కడే ఉంటున్న ప్రబిత డోలెయ్ (28) మార్చ్ 2వ తేదీ సాయంత్రం తాను ఉండే కంపెనీ నుండి మల్లన్న కాలనీలో ఉన్న తన స్నేహితుడిని కలవడానికి వెళ్ళాడు. తిరిగి అదే రోజు రాత్రి సుమారు 9:30గంటల సమయంలో తన స్నేహితుడి బైక్ తీసుకొని వెళ్తుండగా మార్గం మధ్యలో సాయి గీత ఆశ్రమం దగ్గర బైక్ స్కిడ్ అవ్వడంతో తలకు గాయం కాగా, వెల్‌నెస్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 9:50 గంటలకు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంప్రదాయ సాహిత్య ప్రతిభా మూర్తి మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి : దామోదర్‌గుప్త

చిక్కడపల్లి మార్చి 10 ప్రభాతవార్త:
తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా అచ్చ తెలుగు సాహిత్యంలో పేరెన్నికగన్న కవులలో ప్రముఖుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా అన్నారు. సంప్రదాయ సాహిత్య ప్రతిభా మూర్తి అయన అని పేర్కొన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమ పరంపర లో భాగంగా సాహిత్య వేత్త మధునా పంతులు సత్యనారాయణ శాస్త్రి సంస్మరణ సభ త్యాగరాయ గాన సభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళా విఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన కొల్లేటి దామోదర్ గుప్తా మాట్లాడుతూ ఆధునిక సంప్రదాయ పద్య కవులలో ప్రతిభ, వ్యుత్పన్నత, అభ్యాసం, సమపాళ్లలో సముపార్జించిన మహాకవి మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి అని అన్నారు.

ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా

ఆయన రచించిన ఆంధ్ర పురాణం కావ్యంలో విశ్వనాథ వారి కవితా ధార, కరుణశ్రీ వంటి కవుల శైలి లాలిత్యం ద్యోతకం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్ రావు, గాయని గరిమెళ్ళ సీత పాల్గొన్నారు.

భారతీయ సనాతన ధర్మంలో మాతృమూర్తికి స్థానం ఎంతో గొప్పది

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:
భారతీయ సనాతన ధర్మంలో మాతృమూర్తి తర్తాతే మిగతా వారికి స్థానం ఉంటుందని దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అన్నారు. జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవరత్న మహిళా పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వివి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సి.రామకృష్ణ హాజరై ఈ పురస్కారాలను బెజవాడ భువనేశ్వరి(సంగీతం), శైలజామిత్ర (సాహిత్యం), పాలపర్తి సంధ్యారాణి(సాంస్కృతికరంగం), పింగళి చంద్రిక(బోధనారంగం), గిరిజ రేవల్లి(మీడియా), సుధామయి(వ్యాఖ్యానం), మృదుల కడియాల(టీవీనటి), అర్చన గుత్తి(నృత్యం), ఎం.లలితారాజ్(రంగస్థలనటి)లకు పురస్కారాలను అందించారు. యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీరామరాజు, కళాపోషకులు వడ్లకొండ వెంకటరావు, పొటిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు నిర్మలా ప్రభాకర్, ప్రముఖ వీణా విద్వాంసురాలు రామరాజు లక్ష్మీశ్రీనివాస్, జెజె హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎల్.జయంతి రెడ్డి, లఘుచిత్ర నిర్మాత జమలాపురం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అభినయం, అర్చన నృత్యనికేతన్ డైరెక్టర్, నృత్యగురువు అర్చన గుత్తి శిష్యబృందం నిర్వహణలో కూచిపూడి నృత్యం, బేబి శేషబట్టార ఆరోహి శరణ్య కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుంది.

నవరత్న పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు- వాటి పరిష్కారంపై సమావేశం

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: సికింద్రాబద్ రైల్వే స్టేషన్ మోండా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు, టౌన్‌ప్లానింగ్ డిసిపి సుష్మిత, యూసిడి అధికారిని నీరజ, యాదయ్య, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలతో సమావేశమైయ్యారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఫుట్‌పాత్‌లపై వెలసిన చిరు వ్యాపారుల దుకాణాలను ఆపరేషన్ రూప్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల జిహెచ్ ఎంసి, టౌన్‌ప్లానింగ్, పోలీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఫుట్‌పాత్‌లపై వెలిసిన దుకాణాలను తొలగించడం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తమ వ్యాపార కార్యకలాపాలు జరుపుకుంటామని చిరు వ్యాపారులు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణలతో పాటు పోలీస్,ట్రాఫిక్, జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారుల దుకాణాలు, తొలగించాలా లేదా వెనక్కి జరుపుకొని వ్యాపారం చేపట్టుకోవాలా అనే అంశంపై చరించారు.

ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యల పరిష్కారంపై వివిధ విభాగాల అధికారులతో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక

వేములవాడ రాజరాజేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-గౌడ సంఘం నేతలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
-వేములవాడలో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని నియోజకవర్గం గౌడ సంఘం నేతలతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు.ఈ మేరకు వేద పండితుల ఆశీస్సులతో తీర్థ ప్రసాదాలను స్వీకరించి, వేద మంత్రోచ్చారణ మధ్య పవిత్రమైన అనుభూతిని పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం వేములవాడలో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్‌ను గౌడ సంఘాల నేతలతో కలిసి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లు ప్రారంభించారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్‌లో హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ దాస్ గౌడ్,మహేందర్ గౌడ్,సాగర్ గౌడ్,గౌడ సంఘం నేతలు సుధాకర్ గౌడ్,కరుణాకర్ గౌడ్ ,చిరంజీవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్ బాబా నిషాన్ శోభా యాత్ర

హైదరాబాద్ మార్చి10,ప్రభాతవార్త :
శ్రీ శ్యామ్ బాబా నిషాన్ శోభా యాత్రా" ఎంతో ఘనంగా నిర్వహించారు.గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం, "శ్రీ శ్యామ్ మిత్ర మండల్ అత్తాపూర్" ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ శోభ యాత్రాలో వందలాది సంఖ్యలో మహిళలు, పురుషులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. సోమవారం అత్తాపూర్ నుంచి ప్రారంభమైన ఈ శోభా యాత్రా బహాదుర్‌పూర, పురానా పుల్, జుమేరాత్ బాజార్, బెగమ్ బాజార్, నుంచి కాచిగూడా శ్యామ్ బాబా ఆలయం వరకు వెళ్ళింది.మార్గ మధ్యంలో అనేక స్వచ్ఛంద సంస్థలు శోభా యాత్రాకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విశ్వ వ్యాప్తంగా అందరు శాంతి యుతంగా ఉండాలని, మానవు లందరూ కలిసి మెలిసి ఉండాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ శోభా యాత్రా నిర్వహిస్తారని నిర్వాహ కులు తెలిపారు.

కారు బైకు ఢీ
- ఇద్దరికి తీవ్ర గాయాలు

పరిగి మార్చ్ 10 ప్రభాతవార్త :
వికారాబాద్ జిల్లా , పరిగి మండలం తొండపల్లి శివారులో టిఎస్ 34 హెచ్ 1629 హోండా షైన్ బైకు పై, తొండపల్లి నుండి శివశంకర్, రాము అనే ఇద్దరు వ్యక్తులు లాల్ పహాడ్ గ్రామం వైపు వెళుతుండగా తొండపల్లి శివారులో ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ టిఎస్ 12 ఈ యు 9036 నంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ బైకు ని ఢీ కొనడంతో బైకు మీద ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర రక్త గాయాలు అవ్వగా , చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు... సంఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఫిర్యాదు రాలేదని, వచ్చిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలిసులు తెలిపారు

మిలియన్ మార్చ్ జరిగి నేటికి 14 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అమర వీరులకు శ్రద్ధంజలి ఘటిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ

మార్షల్ ఆర్ట్స్‌ను పాఠశాల స్థాయిలో తప్పని సరి చేయాలి
-సినీ నటుడు సుమన్

తార్నాక, మార్చి 10 ప్రభాతవార్త : మార్షల్ ఆర్ట్స్ పాఠశాల, కళాశాల స్థాయిలో వారంలో మూడు రోజుపాటు ఓ క్లాస్(30 నిమిషాలు) నేర్పించేలా తప్పని సరి చేయాలనీ సినీ హీరో సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తార్నాకలో ఆదివారం సాయంత్రం బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు, మెగా బెల్ట్ అవార్డింగ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హీరో సుమన్, పోలీసు అధికారులు డిఎస్పి లకావత్ దేవలాల్ నాయక్, జైళ్ల శాఖ సూపరెండెంట్ శివకుమార్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ తోనే నేను జీవితంలో సినిమా రంగంలో రాణించానని గుర్తు చేశారు.మార్షల్ ఆర్ట్స్‌ను ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11 సంవత్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న తన అనుభవాలను వివరించారు. కరాటేతో మెంటల్ ఆండ్ ఫిజికల్ ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్‌తో పాటు ధైర్యం, క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. విద్యతో పాటు క్యారెక్టర్ ఉంటేనే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతామన్నారు. కరాటే మాస్టర్ ఎండకు, చలికి, వర్షానికి భయపడకూడదన్నారు. అవతలి నుంచి నలుగు వ్యక్తులు కొడితే తట్టుకునే శక్తి రావాలి అదే మార్షల్ ఆర్ట్స్, కరాటే ప్రత్యేక అన్నారు. సెక్యూలర్ ఆర్ట్ గేమ్ మార్షల్ ఆర్ట్ అన్నారు. కష్టపడి పెంచిన తమ తల్లిదండ్రుల పేరును చెడగొట్టే డ్రగ్స్ కు దూరంగా ఉండాలనీ యువతకు సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సోషల్ వర్కర్, ఆర్. ఆర్ బిల్డర్ శ్రీనివాస్ (వాసు)ను నటుడు సుమన్ ఘనంగా తస్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ పీఈటీ నరేష్, డా. సుశీల్ పలువురు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న సినీ హీరో సుమన్

దేవాలయాల అర్చకులకు జీతాలు పెంచాలని మంత్రికి వినతి

రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్

చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :
చాంద్రాయణగుట్ట నియోజకవర్గం పరిధిలో దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధీనంలో పలు దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు జీతాలు చెంచాలని,జీతాలు లేని అర్చకులకు జీతాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి చాంద్రాణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ వినతి పత్రం అందజేశారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు ప్రభుత్వం అంద జేస్తున్న జీతాలు పెంచాలని,అదే విధంగా దేవాదాయ,ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్న పలు దేవాలయాల అర్చకులకు జీతాలు లేవని వారికి జీతాలు ఇవ్వాలని బోయ నరేష్ మంత్రి కొండా సురేఖకు అంద జేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయమై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారని బోయ నరేష్ తెలిపారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త : చదువుకున్న పాఠశాలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తినిస్తుందని రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అత్తాపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు సహకారంతో ఏర్పాటు చేసిన మంచి నీళ్ళ బోరును మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి,తదితరులతో కలిసి బొక్క బాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి వరకు చదువుకున్నానని ఈరోజు స్కూల్ అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ పాఠశాలలో చదవిన ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను ఇచ్చిందని కావును పూర్వ విద్యార్థులు మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల కోసం తోచిన సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,జీవిత రెడ్డి కొమురయ్య ,ఎంఈఓ శంకర్ రాథోడ్, ప్రిన్సిపల్ శ్రీలత పి ఆర్ టి యు రాజేంద్రనగర్ మండల్ తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు సాయి, ప్రసాద్ రావు ,రజియా బేగం ,జ్యోతి , రోజారాణి టి డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిభాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సావిత్రిభాయిపూలే చిత్రపటానికి జై భీమ్ జై రామ్ జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలపై అణచివేతలు, వివక్షతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అని ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోరని బాలరాజు,కోరని శ్యామ్,పచ్చ నర్సింగ్ రావు,పచ్చ శ్రీనివాస్,సత్యనారాయణ, రాజు ముదిరాజ్,కృష్ణమా చారి, పంబాలరాజు,మంగలారం శ్రీనివాస్,గొడుగు సంజీవ, యాదమ్మ యాదవ్,దుంబాల జాన్సీ,ఎడ్లకాడి చంద్ర శేఖర్, బి.ఆర్.సుమన్,నాగులపల్లి వెంకటేష్,కవ్వగూడెం గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులతో డిసి సమీక్ష

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
కొర్టు కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరం అయ్యే విధంగా అధికారులు పని చేయాలని డిసి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంతో డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోర్డు కేసుల్లో కౌంటర్లు,కోర్టు ఉత్తర్వులు త్వరగా అమలు చేయాలని ఎల్ఆర్ఎస్ ఫైల్ క్లియరెన్స్‌లను ప్రాధాన్యత ఇచ్చి క్లియర్ చేయాలని అన్నారు.ఫైల్స్ క్లియరెన్స్‌ల పురోగతిపై ప్రతి వారం సమీక్ష జరుగుతుందని సూచించారు.ప్రతి అధికారి తమ పనులను బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసిస్టెంట్ సిటి ప్లాన్ శ్రీధర్, ఎన్ఎసి ఇంజనీర్లు,టాన్ ప్లానింగ్ సిబ్బంది,పాల్గొన్నారు.

ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

ప్రజావాణి సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సర్కిల్ కార్యాలయంలో ప్రజా వాణిలో పలువురి నుండి డిసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజావాణికి మూడు ఫిర్యాదు అందియని వాటి పరిష్కరానిక

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికైనా త్వరగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌ల పదవీ కాలంతో పాటు ఎంపీటీసీలు, జడ్‌పీటీసీల పదవీకాలం కూడా ముగిసిపోయినప్పటికీ, వెంటనే ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేస్తూ వస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి తన మంత్రి వర్గంలో బీసీలకు 42శాతం ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు వరాల పేరుతో మభ్య పెట్టటం కాకుండా ఇచ్చిన హామీలన్నీ అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు కూడా 33శాతం అవకాశం కల్పించాలని, వీలైనంత త్వరలో అన్ని అడ్డంకులు తొలగించి, నిష్పక్షపాతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి. బాలరాజ్‌గౌడ్, కిరణ్, భాను ప్రకాష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అందత్వ నివారణకు మెరుగైన వైద్యం

మారేడ్‌పల్లి పుష్పగిరి కంటి ఆసుపత్రి గ్లాకోమా వేడుకల్లో పాల్గొన్న వైద్ య ఆసుపత్రి చైర్మన్ గోవింద హరి, డాక్టర్ భారతీ తదితరులు

:కంటోన్మెంట్,మార్చి9ప్రభాతవార్త: అందత్వాన్ని నివారించేందుకు గ్లాకోమా (నీటి కాసుల వ్యాధి నివారణకు పుష్పగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యం సేవలు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎన్.పి.సి.బి. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మోటీ లాల్ నాయక్, ఆసుపత్రి చైర్మన్ గోవింద హరిలు తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో నిర్వహించిన గ్లాకోమా అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో కంటి చూపు కోల్పోయిన అంధులకు కంటి చూపు వచ్చేందుకు మెరుగైన ఎసేవలు అందిస్తున్నామన్నారు. అందత్వ నివారణకు తమ సంస్థ వైద్య నిపుణులు చురుకుగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్లాకోమా స్పెషలిస్టు డాక్టర్ షబానా భారతీ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే కొంపల్లి ఈద్గా పునరుద్ధరణ చేపడతాం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కొంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :

కొంపల్లి ఈద్గా పునరుద్ధరణను త్వరలోనే చేపడతామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంజాన్ పండుగలోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా, ఖదీర్, మహమూద్, మధర్ మియా, పాషా, జబ్బార్, యాసిన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రవీంద్రభారతిలో అరె కటికల మహాసభ

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అరెకటిక మహాసభ ఈ నెల 11వ తేదీ సాయంత్రం రవీంద్రభారతిలో జరుగుతుందని అఖిల భారత కటిక ఫెడరేషన్ తెలిపింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొంటారని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. విజయ్ భాస్కర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకోలెకాంర్ శ్రీనివాస్ చెప్పారు. ఈ మహాసభలో ఆరె కటికలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు వరమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో 141 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా 97 మంది షాదీముబారక్, 44 మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మార్వో రాణా ప్రతాప్‌సింగ్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, కాంగ్రెస్ యువ నాయకులు ఎం.అరవింద్‌కుమార్ యాదవ్, స్థానిక బీఆర్ఎస్ నేతలు ముఠా నరేష్, శివ ముదిరాజ్, మాధవ్, ఎర్రం సత్యనారాయణ, వల్లాల శ్యాం యాదవ్, గోరఖ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కొంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ప్రజల విన్నపం మేరకు జనవరి 30వ రోజున మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అపర్ణ కాలనీ, నూజివీడు కాలనీ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిగా కేవలం 40 రోజులలోనే హందా నిధులతో 2.50లక్షలతో రాయల్ పార్క్ నుండి నూజివీడు బస్ స్టాప్ వరకు నూతన రోడ్లు మంజూరైనా సందర్భంగా ఆయా కాలనీలను సోమవారం పర్యవేక్షించారు. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. కూన శ్రీశైలం గౌడ్‌ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని మా కాలనీని కూన శ్రీశైలం గౌడ్ చొరవ తీసుకుని అభివృద్ధి పరిచారని కొనియాడారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందాన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆగం ఐపోయిందని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ కొంపల్లి మున్సి

కూన శ్రీశైలం గౌడ్‌ను సన్మానిస్తున్న కాలనీ వాసులు

పాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొంపల్లి ప్రజల తరపున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, శివకుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల కృష్ణ, రాము గౌడ్, ఎత్తిరాజా రావు, కావలి గోపాల్, అంజి ముదిరాజ్, షైక్ ఇబ్రహీం, కాలనీ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, సెక్రటరీ మహేష్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అరికట్టండి : శీనివాస్

నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగే ప్రభుత్వ స్థలాల కబ్జాలను, అక్రమ నిర్మాణాల, అక్రమ షెడలను అరికట్టాలని, సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యక్రమంలో జరిగే ప్రజా వాణిలో సోమవారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ.విజయందర్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి ముఖ్య అధితిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన కబ్జాలే దర్శనం ఇస్తున్నాయని, ప్రభుత్వ భూముల కబ్జాలను ఆపే విషయంలో రెవిన్యూ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. నిజాంపేట్లో అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయిందని, ప్రభుత్వ భూమి కబ్జా అయితున్న చూస్తున్నారే తప్ప కాపాడే పాపాన పోవడంలేదని అన్నారు. కనీసం ప్రజలకు ఉయోగపడే కమ్యూనిటీ హాల్, గ్రంథాలయం లాంటి ప్రజల అవసరానికి ఉపయోగపడే విదంగా చర్యలు తీసుకోవడం లేదని ఇందులో మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు పూర్తి విఫలం అయ్యారని అన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ షాబీర్ అలీని ప్రభుత్వ స్థలం కబ్జా ఆవుతుంది, ఒక కమ్యూనిటీ హాల్ కట్టండి అంటే బడ్జెట్ లేదని అంటారు. అదే మున్సిపల్ పర్మిషన్ లేకుండా బహుళ అంతస్థులు, అక్రమ షెడ్లు వేసిన పట్టించుకోరు. దీనిని బట్టి అర్థం అవుతుంది వారి వైఖరి ఏంటో, వారు ఎటువైపు వున్నారో అని అన్నారు. అలాగే ధనవంతులు రోడ్డు కబ్జా చేసిన, రోడ్డును ఆక్రమించి అడ్డంగా మెట్లు, చెట్లు పెట్టిన పట్టించుకోరు. అదే పేద ప్రజలు రోడ్డుపై కొద్దిగా జరిగితే పోలీస్ బందోబస్తూ పెట్టి మరీ కూల్చివేస్తారు. ఉదాహరణతో చెపుతున్న నిజాంపేట్ సర్వే నెంబర్ 90,94 నుండి రాజధాని

ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ.విజయందర్ రెడ్డికి పిర్యాదు చేస్తున్న పాలభిందెల శ్రీనివాస్

స్కూల్ వరకు వెళ్లే దారిలో గతంలో విశాలమైన రోడ్డు ఉండేది అది ఇప్పుడు కబ్జాకి గురైంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్కూల్ బస్సులతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. గతంలో పిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి తొలిగించారు. ఇప్పుడు మళ్ళీ అదే ప్రాంతంలో కట్టారు. గతంలో ఉన్నట్లు విశాలంగా చేయండి అని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఇప్పుడు వున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యగంలో పని చేసే ఉద్యోగులు రాజ్యాంగభద్ధంగా, రాజ్యాంగానికి లోబడి పని చేయాలని అన్నారు. రాజ్యాంగన్ని అమలు చేసే పద్ధతిలో తేడా ఉండకూడదని, రాజ్యాంగం ధనవంతులకు, ఒక విదంగా పేదవారిని ఒక విదంగా చూడరాదని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన అధికారులు రాజకీయ నాయకులుగా మారుతున్నారని అన్నారు. వెంటనే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలు, కబ్జాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈశ్వర్, యాదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేత మోహన్

మంత్రి సీతక్కకు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ ఓబిసి నేత మోహన్,వెంకటేశ్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ అసెంబ్లీ నార్త్‌లాలాగూడ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేశ్ యాదవ్, రాజేందర్, నాగేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్

1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి9 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపప్రతాప్ తెలిపారు. సామాజిక వేత్త దివంగత సుమిత్రనాథ్ 75వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ దేవీ నల్లపోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ సాటి మనిషి ఆకలిని తీర్చే అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వృద్ధ్వీ నాథ్, సుధీర్, అనీల్, ప్రనీత రాజు, అజిత్,ప్రేమ్‌కుమార్, రామారావు, నర్సింహా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న వయసులోనే విజయాలు సాధించడం అభినందనీయం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కరాటేలో ప్రతిభకనబర్చిన చిన్నారి దీక్షితను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట,మార్చి 9 ప్రభాతవార్త: చదువుతో పాటు క్రీడా రంగాలలో చిన్నారులు ప్రతిభకనబర్చడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. అడ్డగుట్ట తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన దీక్షిత విశాఖపట్నంలో నిర్వహించిన 2వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో మొదటి స్థానం సాధించిన దీక్షితను ఎమ్మెల్యే శ్రీ గణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువనేత సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అడుగు జాడల్లో నడవాలి

బేగంబజార్,మార్చి 10ప్రభాతవార్త:

చిన్నవయస్సు నుంచే ధైర్యసాహసాలు ప్రదర్శించి సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే అని నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ ఆఫీసర్‌కుష్బుగుప్తా పేర్కొన్నారు.తెలంగాణ మహాత్మాజ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిన్ని హన్‌మాన్‌టేకిడి బిసిసి భవన్‌లో నిర్వహించారు.ముందుగా సావిత్రిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు,అంగన్‌వాడి టీచర్,పొదుపు సంఘం అధ్యక్షురాలుకు అవార్డులను అందచేశారు.విద్యార్థులకు సావిత్రిబాయిపూలే ఖేల్‌రత్నఅవార్డును అందచేశారు. ఈకార్యక్రమంలో మహాత్మాజ్యోతిరావుపూలే యువమంచ్ అధ్యక్షులు కె.ఎం.గురుచరణ్,ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌రాజ్,అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,యువజన రాష్ట్ర అధ్యక్షులు పి.మహేందర్,ఎం.అబిషేక్,జ్యోతిలక్ష్మి, సిహెచ్.యాదగిరి,లడ్డులతోపాటు బేబిరాణి,దుర్గాటిచర్,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

-కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 10 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు కోసం ప్రతిపాదనాలు చేసిన సిసి రోడ్లు,ఇతర కమ్యూనిటి హాల్స్,దేవాలయం పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వినతి పత్రం అందజేశారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో రహదారుల వ్యవస్థతో కొత్త పనుల గురించి ఆయన జోనల్ కమిషనర్ వెంకన్నకు వివరించారు.ఈ విషయమై జోనల్ కమిషనర్ వెంకన్న సానుకూలంగా స్పందించారని,తొందరగా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభం అయ్యే విధంగా చూస్తానని హామి ఇచ్చారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ తన పదవికి రాజీనామా చేయాలి

-తెలంగాణ, ఎపి మాదిగ సంఘాల నాయకులు డిమాండ్

అభివాదం చేస్తున్న మాదిగ సంఘాల నేతలు

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేసిన సిఎం రేవంత్‌రెడ్డిని సిఎం పదవికి రాజీనామా చేయాలనే నైతిక హక్కు ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ లేదని, మూడు దశాబ్దాలపాటు మాదిగల ఉద్యమాన్ని నడిపి మాదిగలను మోసం చేసిన ఆయన తక్షణమే రాజీనామా చేయాలని మాదిగ జెఎసి ఛైర్మన్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకలా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరొకలా ద్వంధ వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మాదిగ సంఘాల సంయుక్త సమావేశం సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలంటే కృష్ణమాదిగ స్పందించలేదని, ఎపిలో మా త్రం జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ కొత్త నాటకానికి తెరదించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ఎంత రిజర్వేషన్ చెప్పకుండా, ఎపిలో మాత్రం వర్గీకరణ చేయాలని కోరుతూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఎపిలో మాదిగలకు 7 శాతం రిజర్వేషన్‌లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఎపి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.కృపాకర్‌మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ చేసిన సిఎం రేవంత్‌రెడ్డిని మరొకసారి కృష్ణమాదిగ విమర్శిస్తే మాదిగలంతా చూస్తు ఊరుకోరని, తిరిగి ప్రకాశం జిల్లాకు పంపుతామని హెచ్చరించారు. ఎంఆర్‌పిఎస్ మహిళా విభాగం వ్యవస్థాపక అధ్యక్షురాలు మేరీ మాదిగ మాట్లాడుతూ లక్ష డప్పులు, వేల గొంతులు పేరిట కృష్ణమాదిగ ఎంత డబ్బులు వసూలు చేశారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అసలు ఆయనది ఎం కులమని ఆమె ప్రశ్నించారు. ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోతే మాదిగలంతా కలిసి ఆయన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు. మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు దేవని సతీష్‌మాదిగ మాట్లాడుతూ కృష్ణమాదిగ తప్పుడు మాటలతో మాదిగలను మూడు దశాబ్దాలుగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎపి, తెలంగాణ ఎంఆర్‌పిఎస్ నాయకులు పేరపోగు వెంకటేశ్వరరావు, దండు వీరయ్య, రాయి కంటి రాందాస్, బాదాల బాబురావు, బోరెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం పద్మశాలిలకు పదవులు కేటాయించాలి

సమావేశంలో పాల్గొన్న పద్మశాలి సంఘాల నేతలు

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: పద్మశాలి జనాభా దామాషా ప్రకారం రాజ్యసభతోపాటు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ ఛైర్మన్ పదవులు కేటాయించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత రాష్ట్ర సంఘం అధ్యక్షుడుకమర్తపు మురళి సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని లక్షలాది మంది పద్మశాలిలు తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. సోమవారం పద్మశాలి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద పీట వేయాలని, చేనేతలకు కావాల్సిన ఆర్థిక సహాయంతోపాటు నూతన పథకాలతో వారికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు. తమ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ ఛైర్మన్ అనిల్‌కుమార్, రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన పద్మశాలి చేనేత కార్మికులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో యువజన సంఘం ఇన్‌చార్జీ అవ్వారి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుశ్శాంతల, ప్రధాన కార్యదర్శి చిలువేరు సునీత తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి జ్యోతిబాపూలే వర్ధంతి

సావిత్రి జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ మహిళా నేతలు

సికింద్రాబాద్, మార్చి 10 ప్రభాతవార్తః

మహిళా అభ్యుదయవాది, సంఘ సంస్కర్త, ప్రజా సేవకురాలు సావిత్రి జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లోని మధురానగర్ కాలనీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి మాట్లాడుతూ సావిత్రి జ్యోతిబాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ ముందడుగు వేయాలని అన్నారు. సమాజంలో మహిళలు అత్యున్నతమైన స్థానములో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కనకట్ల హరి, అనిత, మేకలకీర్తి హర్ష కిరణ్, లక్ష్మీ, పద్మజ, ముత్తు మంజుల, నరేష్, ఆదర్శ కుమార్, యుధవీర్, ప్రభు గుప్తా, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, సత్తురి రవి,అనూష, భానుమతి, నాగమల్లేశ్వరి, సరోజ, శ్రీదేవి, యాదక్క, మమత, వాసవి, విజయ, స్వర్గం భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టీయు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..

మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త :

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఆర్టీయు ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం మహిళా టీచర్లకు సన్మానం చేశారు. ప్రొగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ బాచుపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్శగళ్ళ నర్సిములు మాలి ప్రమోద్ కుమార్ రెడ

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : చైర్మన్ శ్రీనివాస్

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రియాంక సింగ్ తదితరులు

మలక్ పేట ,మార్చి 10, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ముసారాంబాగ్ డివిజన్ శాలివాన నగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ , డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీలు విచ్చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రియాంక సింగ్, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బాబు సుదర్శన్, బాబు శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,మార్చి 10, ప్రభాతవార్త : మలక్ పేట దోబీ గల్లీలోని శ్రీ మహంకాళి దేవాలయంలో మకర తోరణ ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు . ఈ పూజా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు బాబు సుదర్శన్, బాబు శ్రీనివాస్, నర్సింగ్ రావు, శ్రీదేవి, రాకేష్, రాజేశ్వరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

సాంస్కృతిక కార్యక్రమంలో అక్షర,శ్రీ వికాస్ విద్యార్థులు.

వనస్థలిపురం. మార్చి.10.ప్రభాతవార్త. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్, తెలంగాణ పాఠాశాల ల వైద్యాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. కర్నాటి గార్డెన్స్ లో నిర్వహించిన అక్షర,వికాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు కృషి పట్టుదలతో చదివితే అనుకున్నది సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు నివహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గౌతమ్ స్కూల్స్ ఆఫ్ చైర్మన్,అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్.ఎన్. రమేష్ రెడ్డి,నల్గొండ జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, అక్షర,కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వి.అశోక్ రెడ్డి,అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, పల్లె వినయ్ కుమార్,యం. రామ్మోహన్ టి.వి.యాంకర్ మృధుల, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

వనస్థలిపురం. మార్చి.10.ప్రభాతవార్త.

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో 27లక్షల రూపాయలతో మంజూరైన రోడ్లు పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో జిహెచ్ ఎంసి డిఈ దామోదర్ రావు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో వీధి దీపాలు మరియు కరెంటు స్తంభాల సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరారు.స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ ఫేస్ వన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, ట్రెజరర్ రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, పుష్పాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి డివిజన్ బీజేవైఎం కార్యదర్శి సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

శ్రీ పోచమ్మ దేవాలయ ధ్వజస్తంభ కార్యక్రమంలో పూజారులు, భక్తులు.

వనస్థలిపురం. మార్చి.10.ప్రభాతవార్త: వనస్థలిపురం, హుడా కాలనీ ఫేస్ 2.లో గల శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లొ సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభ దాతలు భవాని రాజశేఖర్ విజయ,భవాని ప్రమోద్ కుమార్ అనిత,ఆలయ చైర్మన్ యన్. రాములు,కాలనీ అధ్యక్షుడు గాండ్ల ఆనంద్ రాజ్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు .

12 నుంచి శ్రీ సత్యదేవుని ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు

ఉప్పల్, మార్చి 10 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుంచి 16వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ పాండర్ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయభారతి, శంకర్ తెలిపారు. శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఈనెల 12వ తేదిన సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, అంకురార్పణ, రక్షా బంధనము, దీక్ష వస్త్రదారణ, మృత్సంగ్రహనము, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట,హావనం, ఆరగింపు ఉంటుందని తెలిపారు. ఈనెల 13వ తేదిన ఉదయం సేవాకాలం, ఆరగింపు, మహాకుంభ స్థాపన, ధ్వజారోహణ, గరుడముద్ర, నైనతేయ ఇష్టి, సంతానం కాలసర్పదోష నివారణ, బేరి పూజ, బలిహరణం, సాయంత్రం ఎదుర్కొళ్లు, నాధస్వర కచేరి, ఆరగింపు, హంస వాహన సేవ, ఆశ్వవాహన సేవ ఉంటుందని తెలిపారు. ఈనెల 14వ తేదిన ఉదయం 6 గంటలకు అభిషేకం, సేవాకాలం, హోమం, బలిహరణం, శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి వారి తిరుక్కుళాణోత్సవము, అనంతరం అన్నప్రసాద వితరణ, హోమము, బలిహరణం, తీర్థప్రసాద గోష్ఠి, గరుడ వాహనసేవ ఉంటుందని తెలిపారు. ఈనెల 15వ తేదిన సేవాకాలం, ఆరగింపు, ప్రసాద వినియోగం, హోమం, బలిహరణము,శ్రీ సుదర్శన నారాసింహఇష్టి, ఆరోగ్య, ఐశ్వర్యం, హోమం, బలిహరణం, శ్రీ వారి గజవాహన రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదిన ఉదయం సేవాకాలం, హోమం, బలి

రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం దృశ్యం.

హరణం,మహాపూర్ణాహుతి, అష్టోత్తర శతకళశాభిషేకం, శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధన, చంద్రప్రభ వాహనసేవ, అనతంరం దేవతా విసర్జన, శ్రీ స్వామి వారికి డోలోత్సవం, పండిత సన్మానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కోండా సురేఖ, డి.శ్రీదర్‌బాబు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, ఎం.రజితరెడ్డి, ఆలయ కమిటి నేతలు పాల్గొంటున్నారని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు బీట్కూరి విజయ్ సారధి యాజ్ఞీకుల శ్రీ మంగళగిరి తిరుపతాచార్యులు అర్చకుల సారధ్యంలో జరుగుతాయని తెలిపారు. వాహన సేవలు, రథోత్సవం దీవి శేషాచార్యులు, డి.సీతారామచార్యుల ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, ఇఒ విజయభారతి తెలిపారు.

టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రభుత్వ స్థలం కబ్జా

-మట్టిపోసి చదును చేస్తున్న కబ్జాదారులు

సైదాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ చింతల్‌బస్తీలో టెలిపోన్ డిపార్ట్‌మెంటుకు చెందిన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుంది. కబ్జాదారులు భారీ వాహనాల్లో మట్టిని తీసుకువచ్చి ప్రభుత్వ స్థలంలో పోస్తూ కబ్జాకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ దాదాపు ఎనిమిదిన్నర ఎకరాల స్థలాన్ని అప్పట్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెలిఫోన్ డిపార్ట్‌మెంటుకు కేటాయించారు. కాగా ఈ స్థలంలోని కొంత భాగంలో చాలా ఏళ్లుగా పేదలు గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారు. పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతం పేరు చింతల్‌బస్తీగా కాలక్రమంలో స్థిరపడింది. ఈ స్థలం టెలిఫోన్ డిపార్ట్‌మెంటుకు చెందినది కావడంతో అధికారులు పలుమార్లు గుడిసెవాసులకు నోటీసులు ఇచ్చారు. గుడిసెలు ఉంటున్న స్థలం వరకు వివాదం న్యాయస్థానంలో ఉన్నట్లుగా సమాచారం. గుడిసెలు ఉన్న స్థలం కాకుండా మిగతా స్థలం మొత్తం ఇప్పటి వరకు టెలిఫోన్ డిపార్ట్‌మెంటు ఆధీనంలోనే ఉంది. అయితే ఆ స్థలంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కబ్జాదారుల కన్ను ఈ స్థలంపై పడింది. గతంలో కూడా ఈ స్థలాన్ని కబ్జా చేయ

టెలిఫోన్ డిపార్ట్‌మెంటుకు చెందిన స్థలంలో మట్టి కుప్పలు పోసిన దృశ్యం

డానికి ప్రయత్నాలు జరిగినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారు. మరోసారి తాజాగా ఈ స్థలంలో మట్టిని నింపుతూ సెలవులను ఆసరగా చేసుకుని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా బస్తీ వాసులు పేర్కొంటున్నారు. కబ్జాదారుల చర్యలతో తమకు కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదముందని చింతల్‌బస్తీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. టెలిఫోన్ డిపార్ట్‌మెంటుకు చెందిన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురి కాకుండా రెవిన్యూ, జిహెచ్ఎంసి, టౌన్‌ప్లానింగ్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని అడ్డుకోవాలని వారు కోరుతున్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తున్నాం : జోనల్ కమిషనర్ వెంకన్న

మలక్ పేట, మార్చి 10, ప్రభాతవార్త: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జీ హెచ్ యం సీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు . జోనల్ కమిషనర్ వెంకన్న పర్యవేక్షణ లో జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్, ఫలక్ నుమా సర్కిల పరిధిలోని అక్రమ నిర్మాణాలపై 03, ఫలక్ నుమా సర్కిల్ పరిధిలోని ఇంజనీరింగ్ సమస్యలపై 02, సంతోష్ నగర్ సర్కిల్ లోని ఆస్తి పన్ను సమస్య పై 01 మొత్తం 06 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ... స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానికంగా నెలకొన్న ప్రధాన సమ

ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న తదితరులు

స్యలను ఈ కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తమ దృష్టికి వచ్చిన ఫిర్యాధులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్ శంకర్ సింగ్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ యం సీ రాజారావు, టౌన్ ప్లానింగ్ సిటి ప్లానర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్ , ఎలక్ట్రికల్ ఈ ఈ రామారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్ల నాసిరకం డ్రైనేజీ నిర్మాణాలు

-ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార కాంగ్రెస్ పార్టీ నేత

-బాధ్యులపై చర్యలు తీసుకొని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్

నరూర్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల ప్రజాధనంతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకొని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ అల్మాస్‌గూడ హనుమాన్‌నగర్ కాలనీలో ఆయన కాలనీవాసులతో కలిసి పర్యటించి కాలనీల్లో రెండు నెలల క్రితమే కాంట్రాక్టర్ నిర్మించిన భూగర్భ డ్రైనేజీకి సంబంధించిన మ్యాన్‌హోళ్ళ దుస్థితిని పరిశీలించారు. కార్పొరేషన్ తరపున పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ళకు సిమెంట్ ఊడిపోయి అధ్వాన్నంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనులపై కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా మారిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో మాదిరిగా నాసిరకం పనులు చేస్తా

కాలనీవాసులతో కలిసి నాసిరకం డ్రైనేజీ నిర్మాణాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేత నవారు మల్లారెడ్డి, కాలనీవాసులు

మంటే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. హనుమాన్‌నగర్‌లో నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని డ్రైనేజీ మ్యాన్‌హోళ్ళను పునర్నిర్మించాలని ఆయన కమీషనర్‌ను, డిఇఇని కోరారు. అదే విధంగా కార్పొరేషన్‌లో మొక్కుబడిగా నాణ్యత లేని పనులు చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణ, వెంకటేష్, తిరుపతిరావు, కరుణాకర్‌రెడ్డి, మహ్మద్, శశిధర్, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించకపోతే ఆందోళనలకు దిగుతాం : బిజెపి

సరూర్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను త్వరలో తగ్గించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని కార్పొరేషన్ బిజెపి నేతలు స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లో ప్రజలకు ఆర్థిక భారంగా మారిన ఇంటి పన్నులను తగ్గించి వీకర్ సెక్షన్ కాలనీల్లో నీటి బిల్లుల బకాయిలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి 1, 2 అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో సోమవారం మీర్‌పేట్ కమీషనర్ జ్ఞానేశ్వర్‌కు అదే విధంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ... ఆర్థిక భారం కావడంతో వాటిని చెల్లించలేక పేద, మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని వారు వెల్లడించారు. పన్నులు తగ్గించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కీసర గోవర్ధన్‌రెడ్డి, కోడూరు సోమేశ్వర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, కొండ్రు గౌరీ శంకర్, ధరంకార్ కిశోర్, కీసర హరినాథ్‌రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కాసోజు అర్పిత రాధాకృష్ణ, లతశ్రీ, పార్టీ సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ఆర్.యాదగిరి యాదవ్, గడ్డం జగన్, ఆవుల సత్తయ్య యాదవ్, మెకం సుధాకర్, వలభోజు గోపినాథ్, బచ్చనమోని కాశీరాం యాదవ్, ద్యాసాని తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించిన బిక్షపతిచారి, బిజెపి నాయకులు

కల్యాణపురిలో ప్రభుత్వ భూమిలో బోర్డులు తొలగింపు

ఉప్పల్, మార్చి 10 ప్రభాతవార్త : ఉప్పల్ కల్యాణపురిలోని సర్వేనెం.789/1లోని ప్రభుత్వ భూమిలోని హద్దురాళ్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే తొలగించారు. కల్యాణపురిలోని పలు ప్రాంతాల్లో గతంలో ప్రభుత్వ భూమిని గుర్తించి బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే కొందరు కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే అందులో ఉన్న బోర్డులు తొలగించి పనులు ప్రారంభించారు. ఉప్పల్ సర్వేనెం.789/1లో ఇప్పటికే చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు అక్రమించి గత ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం రెగ్యులరైజేషన్ కింద దరఖాస్తులు చేసుకున్నారు. తామే స్వయంగా కబ్జాలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. కల్యాణపురిలోని ప్రభుత్వ భూమిలో చిన్న చిన్న గదులు నిర్మించడం, అందులో అద్దెకు ఇచ్చి వ్యాపారాలు చేయడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న కబ్జాదారులు ఈ స్థలాలను ఆక్రమిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో కబ్జాల విషయంపై స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. ఆర్ఐ అశ్విని, ఇతర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ప్రభుత్వ స్థలంలో తిరిగి బోర్డులు ఏర్పాటు చేయిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

చిలుకానగర్‌లో సావిత్రి బాయి పూలే వర్ధంతి

చిలుకానగర్‌లో సావిత్రి బాయి పూలే వర్ధంతిలో పాల్గొన్న చిలుకానగర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు

ఉప్పల్, మార్చి 10 ప్రభాతవార్త : చిలుకానగర్‌లో సావిత్రి బాయిపూలే వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు జెల్లి మోహన్, పల్లె నర్సింగ్‌రావు, గుడి మధుసూధన్‌రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, కొంపల్లి రవీందర్, మాస శేఖర్, ఆకిటి బాల్‌రెడ్డి, వి.బి.నరసింహా, తిరుమలేష్, ఎడ్ల పరమేష్, ఎం.కైలాసం, ప్రతాప్‌రెడ్డి, గిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, దాసరి సిద్దయ్య, యాదగిరి, సుందర్, అశోక్, జి.బాలరాజు,నరేష్, సాయికుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. మూడనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు.కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

రామంతాపూర్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ తదితరులు

రామంతాపూర్, మార్చి 10 ప్రభాతవార్త : రామంతాపూర్ కామాక్షిపురం కమ్యూనిటిహాల్‌లో సోమవారం ఎఐవిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించేందుకు కృషి చేయాలని కోరారు. మహిళలకు అన్ని విధాలుగా చేయూత అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ఎఐవిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ సెల్లార్ తవ్వకాన్ని అడ్డుకోవాలి

-లక్ష్మీనగర్ కాలనీవాసులు

నిబంధలనకు విరుద్ధంగా చేపడుతున్న సెల్లార్ నిర్మాణం

సైదాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్ చౌరస్తాలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న సెల్లార్ నిర్మాణ పనులను అడ్డుకోవాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి జిహెచ్ఎంసి డిసి, టౌన్‌ప్లానింగ్ ఎసిపిలకు ఫిర్యాదు చేశారు. సెల్లార్ నిర్మాణానికి భారీ గుంత తీయడంతో పక్కన ఉన్న అపార్ట్‌మెంటు భవనాలు ప్రమాదపు అంచున ఉన్నాయని అన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఇటీవలే ఎల్‌బినగర్‌లో సెల్లార్ కోసం చేపడుతున్న నిర్మాణంలో ప్రమాదం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇక్కడ కూడా ఆ తరహా సంఘటన జరుగక ముందే అధికారులు తగిన చర్య తీసుకోవాలని ఆయన కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని అధికారులు వెంటనే అడ్డుకోవాలని లేకుంటే అధికారుల చర్యను నిరసిస్తూ ధర్నా చేపడుతామని కాలనీవాసులు తెలిపారు.

సరస్వతి సృజనశీల శిక్షణ కేంద్రం ప్రారంభం

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నీరజ

ఎల్.బి.నగర్, మార్చి 10 ప్రభాతవార్త: సొంతంగా ఆలోచించడం, మాట్లాడటం, క్రమశిక్షణతో వ్యవహరించడం చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ నీరజ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ ప్రజయ్‌నివాస్ సంక్షేమ సంఘం భవనంలో సరస్వతి సృజనశీల శిక్షణా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చక్కటి భాష చదవడం రాయడం పాటలు పాడడం కథలు చెప్పడం ఆటలు ఆడటం నాటకాలు వేయడం చదువులో భాగమైనప్పటికీ మిగతా విషయాలపై కూడా దృష్టి సారించాలన్నారు. అమరికలు లేదు స్నేహం ఆత్మీయంగా నడవడం శ్రమను గౌరవించడం ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమన్నారు. అయితే మంచి భారతీయ పౌరులుగా ఎదగడానికి పునాదులు వేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామారావు, ఉపాధ్యక్షుడు రమణ, ప్రధానకార్యదర్శి లింగేశ్వర్, శివకుమార్, సుధాకర్ యాదవ్, పి.విజయలక్ష్మి, కె.శాంతారావు, పి.సర్వలక్ష్మి, పి.శ్యామలాదాస్, డాక్టర్ ఎం.నరసయ్య, పి.సృజన పాల్గొన్నారు.

తెలంగాణా భవన్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారు : కార్పొరేటర్

మహిళలకు గిఫ్టులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, మార్చి 10 ప్రభా